డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

రౌడీషీటర్లపై నిఘా పెట్టాలి..సీపీ అంబర్ కిశోర్ ఝా

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి, జూలై 27 : డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే పోలీసు అధికారులు, సిబ్బంది స్పందించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశించారు. కమిషనరేట్ బ్లూకోల్ట్స్, పెట్రోకార్ పోలీసు అధికారులు, సిబ్బందితో శనివారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. డయల్ 100 ఫిర్యాదులపై మరింత మెరుగైన సేవలు అందించాలని, నిర్దేశించిన సమయంలో చేరుకోవాలన్నారు. శాంతిభద్రతల విషయంలో ముందస్తు సమాచారం సేకరించాలని, రౌడీషీటర్లు, కేడీలపై నిఘా పెట్టాలన్నారు. సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సూచించారు. నిజాయితీగా పనిచేసే సిబ్బందికి రివార్డులు ఉంటాయన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు తిరుమల్, నందిరాంనాయక్, నర్సయ్య, భీంశర్మ, పార్థసారథి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న కేస్ వర్కర్లు హరిత, వినీల

హసన్‌పర్తి, జూలై 27 : సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖీ వన్‌స్టాప్ సెంటర్ వారు భీమారంలోని శివానీ జూనియర్ కళాశాల, ఎర్రగట్టులోని ఎన్నారై జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేస్ వర్కర్లు కే హరిత, వినీల మాట్లాడుతూ.. సఖీ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా పోలీస్, వైద్యం, న్యాయం, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. వరకట్నం, లైంగిక వేధింపులు, పని చేసే చోట వేధింపులు ఉన్నట్లయితే టోల్‌ఫ్రీ నంబర్ 181, ఆఫీస్ నంబర్ 0870 2452112 సమాచారం ఇవ్వాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు

పంచాయతీరాజ్ డీఈ భానుప్రకాశ్

దామెర, జూలై 27 : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వపరంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పంచాయతీరాజ్ డీఈ భానుప్రకాశ్ అన్నారు. శనివారం మండలంలోని పులుకూర్తి, దామెర, వెంకటాపురం, కోగిల్వాయి, ఊరుగొండ, పసరగొండ, ఓగులాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను డీఈ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్లకు పక్కా భవనాలు ఉంటే వాటిలో మరుగుదొడ్లు నిర్మిస్తామని, మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ సమ్మిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాణి, పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ హై

హనుమకొండ చౌరస్తా, జూలై 27 : విద్యార్థులకు సరైన అభ్యసన సామర్థ్యాలు పెంపొందిస్తే గుణాత్మక విద్య లభిస్తుందని డీఈవో మహ్మద్ అబ్దుల్ హై అన్నారు. హనుమకొండలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో ఒకరోజు శిక్షణకు జిల్లాలోని ఎంపిక చేసిన రిసోర్స్ పర్సన్లు హాజరయ్యారు. జిల్లాలో ఈ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మళ్లీ కాంప్లెక్స్ స్థాయి సమావేశాల్లో మిగతా ఉపాధ్యాయులకు చెప్పాలని, ఉపాధ్యాయుల లక్ష్యం విద్యార్థుల ప్రగతిగా ఉండాలన్నారు. గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్, ఎంఈవో రామ్‌కిషన్‌రాజు, రిసోర్స్‌పర్సన్లు ఆనందం, భిక్షపతి, పున్నంచందర్, రాజగోపాల్, శ్యాంసుందర్, చంద్రయ్య, దయాకర్‌రెడ్డి, రామన్న, సురేశ్, శ్రీపాల్‌రెడ్డి, డీఎల్ఎంటీ రఘు, సీఆర్పీ షఫీ పాల్గొన్నారు.

జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న నాగరాజు

హనుమకొండ చౌరస్తా, జూలై 27 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బీసీ కుల గణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం పోరాడుతుందని, ఈ మేరకు ఆగస్టు 7న పంజాబ్‌లోని అమృతసర్‌లో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరేగంటి నాగరాజుగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో వెనుకబాటు తనాన్ని నిర్మూలించాలన్నారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ అని వెనక్కు నెట్టేస్తున్నారని, బీసీలంటే బిగ్గెస్ట్ క్యాస్ట్, బ్రిలియంట్ క్యాస్ట్, బెస్ట్ క్యాస్ట్ అని చాటిచెబుదామన్నారు. ఢిల్లీ కోట మీద బీసీ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు.

WANTED
VMR Hostel
రాంపూర్, వరంగల్ నందు పని చేయుటకు
♦ Warden (M/F)
♦ వంట మనిషి
వెంటనే కావలెను.
9849224169

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED
jobs Apply Now!
★ Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

FOR SALE
★ Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

HEALTH CARE
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర: 6281476205, 9440325526
KMM-11867

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జూలై 27 : పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే హెచ్చరించారు. శనివారం గ్రేటర్ పరిధిలోని పలివేల్పుల, పెగడపల్లి, ముచ్చర్ల, విజయలక్ష్మి కాలనీల్లో పర్యటించి, పారిశుధ్య పనులను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్లను మందలించారు. జవాన్లు గాదె కుమార్, సంగాల రోహిత్, కార్మికుడు సంగాల ప్రసాద్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సీఎంహెచ్‌వో రాజేశ్‌ను ఆదేశించారు. అనంతరం పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. హాజరు వేసిన సిబ్బంది విధుల్లో ఉన్నారా? అనే విషయాన్ని నిర్ధారణ చేసుకున్నారు. రెండు రోజుల పారిశుధ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నారో అక్కడికి వెళ్లి పరిశీలించారు. అర్బన్ మలేరియా సిబ్బంది రోజు వారీగా చేసే పనులు, దోమల నివారణకు ఉపయోగించే పద్ధతులపై బయాలజిస్ట్ మాధవరెడ్డిని ఆరా తీశారు. రోడ్లపై గుంతలు లేకుండా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాకతీయ ఫిల్టర్ బెడ్‌ను తనిఖీ చేశారు. నీటి శుద్ధీకరణపై ఎస్ఈని వివరాలు అడిగారు. వర్షాకాలంలో లీకేజీలను అరికట్టాలని, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఈ రాజయ్య, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఏఈలు హరికుమార్, శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్లు స్రవంతి, బాషా నాయక్, హెల్త్ అసిస్టెంట్ మధుకర్ పాల్గొన్నారు.

శాయంపేట : మత్తడి పోస్తున్న పెద్ద చెరువు

ఎడతెగని వాన

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

శాయంపేట, జూలై 27 : వారం రోజులుగా ఎడతెగకుండా కురుస్తున్న వర్షంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జోరుగా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. శాయంపేటలోని మండల పరిషత్ కార్యాలయ గోడలు వర్షంతో తడిసిపోవడంతో కరెంటు షాక్ వస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. భవనం పైకప్పు నుంచి కిందికి వర్షపు నీరు కారుతోంది. కొప్పులలో పీహెచ్‌సీ సబ్ సెంటర్ చుట్టూ నీళ్లు నిలవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గంగిరేణిగూడెం, సూర్యానాయక్ తండా, వసంతాపూర్ రోడ్లపై గుంతల్లో వర్షపు నీరు నిలిచింది. మందారిపేట-సూరంపేట రోడ్డులో కాజ్‌వే పైనుంచి వరద ఉప్పొంగి రాకపోకలు నిలిచిపోయినట్లు స్థానికులు చెప్పారు. పత్తి, మక్కజొన్న, పసుపు పంటల్లో వర్షపు నీరు నిలిచి దెబ్బతినే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా సరాసరి వర్షపాతం 9.2మిల్లీమీటర్లు

హనుమకొండ : జిల్లాలో శనివారం వరకు 9.2మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నడికూడ మండలంలో 19.4మిల్లీమీటర్లు, అత్యల్పంగా వేలేరులో 1.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భీమదేవరపల్లిలో 5.0, ఎల్కతుర్తిలో 3.8, కమలాపూర్‌లో 16.0, హసన్‌పర్తిలో 9.2, ధర్మసాగర్‌లో 2.8, కాజీపేటలో 4.3, హనుమకొండలో 4.9, ఐనవోలులో 2.9, పరకాలలో 16.7, దామెరలో 11.9, ఆత్మకూరులో 16.4, శాయంపేటలో 13.1 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి.

పాత ఇళ్లల్లో ఉండొద్దు

హసన్‌పర్తి, జూలై 27 : మట్టిగోడలతో నిర్మించిన పురాతన ఇండ్లల్లో ప్రజలు నివసించొద్దని, 15 రోజులుగా వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని హసన్‌పర్తి సీఐ సురేశ్ అన్నారు. ఎస్సై దేవేందర్‌తో కలిసి సీఐ మండలంలోని ముచ్చర్ల గ్రామ ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. పిల్లలు చెరువులు, కాల్వల వద్దకు పోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ పోల్స్‌ను ముట్టుకోవద్దన్నారు.

ముగ్గురు సీఐల బదిలీ

సుబేదారి, జూలై 27 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ శనివారం సీపీ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఓ రమేశ్, పీ దామోదర్‌రెడ్డి సీసీఎస్ వరంగల్‌కు, ఎం రంజిత్ కుమార్ వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ అయ్యారు.

బల్దియా సిటీ ప్లానర్‌గా శైలజ..

వరంగల్ : గ్రేటర్ సిటీ ప్లానర్ వెంకన్న బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గ్రేటర్ హైదరాబాద్ అదనపు చీఫ్ సిటీ ప్లానర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ సిటీ ప్లానర్ శైలజకు పోస్టింగ్ ఇచ్చారు. అలాగే, హైదరాబాద్‌లో డీటీసీపీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రవీంద్ర డీ రేడేకర్‌ను వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా బదిలీ చేశారు.

11 ఓవర్‌లోడ్ లారీలకు రూ.3.75లక్షల జరిమానా

సుబేదారి, జూలై 27 : వరంగల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, స్టేట్ మైన్స్, ఆదాయ పన్ను, ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా శుక్రవారం రాత్రి వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు కోమటిపల్లి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో 11 లారీలు అధిక లోడ్‌తో పట్టుబడ్డాయి. వీటిలో 7 ఇసుక, రెండు ఫ్లైయాష్ లారీలు, ఒక గ్రానైట్ బ్రిక్స్ లారీ, ఒక సరుకుల లారీ ఉన్నాయి. రూ.3.75 లక్షల జరిమానా విధించి లారీలను ఆర్టీఏ అధికారులకు అప్పగించిట్లు తెలిపారు.

కూరగాయల కారు..

హనుమకొండ : ఇప్పటి వరకు సైకిళ్లపై, తోపుడు బండ్లతో వచ్చి కూరగాయలు అమ్మే వారిని చూశాం.. కానీ ఓ వ్యాపారి ఏకంగా కారులోనే కూరగాయలు తెచ్చి అమ్ముతూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ దృశ్యం హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో కనిపించింది.

డీసీసీ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు: పూజలు చేస్తున్న రవీందర్‌రావు తదితరులు

సుబేదారి, జూలై 27 : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. తెలంగాణ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ మొదటి జనరల్ బాడీ సమావేశం శనివారం నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కో ఆపరేటివ్ ఉద్యోగుల పని తీరుతో డీసీసీబ్యాంకులు లాభాల బాటాలో నడుస్తున్నాయని, సీపీవో రద్దు, ఇతర సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు. సమావేశంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య, స్టేట్ జిల్లా కో ఆపరేటివ్ అధ్యక్షుడు రియాజుద్దీన్, కార్యదర్శి సర్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి పూజలు

ఐనవోలు : ఐనవోలు మల్లికార్జునస్వామిని టెస్కాబ్ చైర్మన్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ కోరమని వెంకటయ్యలు శనివారం దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, స్వామివారి శేషు వస్త్రాలతో సన్మానించారు. వారి వెంట ఆలయా కమిటి మాజీ చైర్మన్ మునిగాల సంపత్‌కుమార్, మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, మాజీ ఉప సర్పంచ్ అడ్డగూడి సతీశ్‌కుమార్, మాజీ డైరెక్టర్ డబ్బా శ్రీను పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన వాహన మరమ్మతు చేయాలి

మేయర్ గుండు సుధారాణి

షెడ్‌లో తనిఖీ చేస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జూలై 27 : షెడ్‌కు వచ్చిన వాహనాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. శనివారం ఆమె బాలసముద్రంలోని వాహన షెడ్‌ను తనిఖీ చేసి మరమ్మతులను పరిశీలించారు. షెడ్‌లో చేపట్టాల్సిన సివిల్ పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహన షెడ్‌లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. షెడ్‌కు వచ్చిన స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు, టిప్పర్లు, జేసీబీ తదితర వాహనాలకు త్వరగా మరమ్మతులు చేయాలన్నారు. స్క్రాప్ టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ తరలించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోతన నగర్‌లోని సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, డీఈ సంతోష్‌బాబు, ఏఈ సంతోష్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కయ్య

సమావేశంలో మాట్లాడుతున్న చుక్కయ్య

కాజీపేట, జూలై 27 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కయ్య అన్నారు. ఫాతిమానగర్‌లో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమకు శంకుస్థాపన చేసి చేతులు దులుపుకుందని, బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని గాలికి వదలేసిందని, ములుగు గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయ్యారంలో నాణ్యమైన ఇనుము లభ్యం కావడం లేదని సాకులు చెప్పడం సరికాదన్నారు. జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని, ప్రైవేట్ దవాఖానల్లో అధిక ఫీజులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కాజీపేట పట్టణం పీఎఫ్ ఆఫీస్ రోడ్డులో భీమ్ నగర్‌లోని కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు 5, 6, 7 తేదీల్లో పార్టీ రాజకీయ శిక్షణా తరగతులను అన్ని వర్గాల ప్రజలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జంపాల రమేశ్, సునీతా యాదవ్, డింపుల్ పాల్గొన్నారు.

పేట్రేగిపోతున్న ల్యాండ్ మాఫియా..

- వరంగల్ నగరం, శివారు ప్రాంతాల్లో విచ్చలవిడిగా భూ ఆక్రమణలు
- కబ్జాదారులకు రాజకీయ నేతలు, కొందరు పోలీసుల సపోర్ట్
- సీపీ ఆఫీస్‌కు క్యూ కడుతున్న బాధితులు
- ఆరు నెలల్లో వెయ్యికిపైగా ఫిర్యాదులు..

సుబేదారి, జూలై 18 : భూ కబ్జాదారులు రెచ్చి పోతున్నారు. ల్యాండ్ రేట్లు పెరగడంతో వరంగల్ నగరం, శివారు ప్రాంతాల్లో భూ ఆక్రమణలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సామాన్యుల ప్లాట్లను కబ్జా చేస్తున్నారు. నగరంలో సొంతింటి కలను నేరవేర్చుకోవడానికి సామాన్యులు అప్పులు చేసి కొన్న ప్లాట్లను ల్యాండ్ మాఫియా కబళిస్తోంది. గ్యాంగులుగా ఏర్పడి, కిరాయి వ్యక్తులతో ఖాళీ ప్లాట్లపై దస్తీవేసి అసలైన యజమానులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. వరంగల్‌లోని ఖిలావరంగల్, ఉర్సు, ఎస్ఆర్ఆర్ తోట, దూపకుంట, బాలాజీనగర్, లేబర్‌కాలనీ, దేశాయిపేట, శివనగర్, పెద్దమ్మగడ్డ, రెడ్డిపురం, కాకతీయ కాలనీ, పోచమ్మకుంట, గుండ్ల సింగారం, యాదవనగర్, గోపాల్‌పూర్, పలివేల్పుల, హంటర్ రోడ్డు, వడ్డేపల్లి, న్యూశాయంపేట, ప్రకాశ్‌రెడ్డిపేట, ప్రశాంతినగర్, సోమిడి తదితర ప్రాంతాల్లో ఖాళీ ప్లాట్లు ఎక్కువగా ఆక్రమణకు గురవుతున్నట్లు తెలుస్తున్నది. యజమానుల బ్యాగ్రౌండ్ తెలుసుకొని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పలుకుబడి ఉపయోగించి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకొని రంగలోకి దిగుతున్నారు. ముందే స్థానిక లీడర్స్, పోలీసుల సపోర్ట్ తీసుకొని కొంత అడ్వాన్స్ ముట్టజెప్పి ప్లాట్లను ఆక్రమిస్తున్నట్లు తెలుస్తుంది.

సీపీ కార్యాలయంలో ఫిర్యాదులు వెల్లువ..

ఆరు నెలలుగా వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు భూ బాధితులు తాకిడి పెరిగింది. రోజుకు కనీసం 5నుంచి 10మంది వరకు బాధితులు న్యాయం కోసం కార్యాలయానికి క్యూ కడుతున్నాయి. ఆరు నెలల్లో భూ ఆక్రమణలకు సంబంధించి వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలిసింది. వీటిలో 300 తప్పుడు ఫిర్యాదులు అని తేలగా, 600లకు పైగా ఫిర్యాదులు సీఐ, ఏసీపీలు, డీసీపీల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. కొంతమందికి మాత్రమే బాధితులకు న్యాయం జరిగినట్లు తెలుస్తుంది. కొన్నిచోట్ల సీఐలు సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే న్యాయం చేసేది నేనే అంటూ బాధితులను బెదిరిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం జనవరి నుంచి జూలై 10వ తేదీ వరకు 129 కేసులు నమోదైనట్లు వరంగల్ పోలీసు కమిషనరేట్ అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

రౌడీ దర్బార్..

వరంగల్ నగరానికి చెందిన అధికార పార్టీ నేత, రౌడీషీటర్ ఈ మధ్య ఎక్కువ భూ సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు తెలిసింది. అతడి ఇంటి వద్ద రోజు ల్యాండ్ సెటిల్‌మెంట్ల కోసం దర్బార్ నిర్వహిస్తున్నాడు. కోర్టు కేసుల ఉన్న భూముల్లో సైతం జోక్యం చేసుకొని ఇరువర్గాలను పిలిపించి తాను చెప్పినట్లు వినాల్సిందే.. రాజీపడాలని బాధితులను బెదిరిస్తున్నట్లు సమాచాం. సదరు రౌడీషీటర్‌కు ఓ ఏసీపీ, స్థానిక సీఐలు సహకరిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల హనుమకొండ లోటస్ కాలనీలో ముగ్గురు భూ యజమానులు, ఓ కార్పొరేటర్‌కు మధ్య ప్లాట్ల విషయంలో తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది.

కోర్టులో చూసుకోండి అంటున్నారు

ఖిలావరంగల్ పెట్రోల్‌బంకు సమీపంలో ఖమ్మం మెయిన్ రోడ్డులోని మా బిల్డింగ్ ముందు స్థలంలోని 40 గజాలను వేరే వ్యక్తి నకిలీ పత్రాలతో ఆక్రమించి షెడ్ కట్టాడు. మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదు. మాట్లాడుతామని చెప్పి, కోర్టులో చూసుకోండి అంటున్నారు. రెండు నెలల క్రితం వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశాను. ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదు.

– సుమన్‌కుమార్, భూ బాధితుడు

నెలల తరబడి స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా..

మాది ఆరెపల్లి. దామెర గ్రామంలో గురిజాల మహేందర్ రెడ్డి నుంచి 2013లో సర్వే నంబర్ 389/ఏ/బీలో రూ.30 లక్షలకు మధ్యవర్తి శంకర్ ద్వారా 3.29 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. కొంతకాలం సాగు చేస్తున్నాం. మహేందర్‌రెడ్డి అన్నదమ్ముల వాటాల గొడవ పేరుతో మాకు విక్రయించిన భూమిని ఆక్రమించుకున్నాడు. న్యాయం కోసం సీపీకి, ఇటీవల దామెర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశా. కొన్ని నెలలుగా స్టేషన్ చుట్టూ తిరుగుతూనే ఉన్నా. న్యాయం చేయడం లేదు. మాకు భూమి అమ్మిన మహేందర్‌రెడ్డి భూమి ఇవ్వడం లేదు.. డబ్బులు ఇవ్వడం లేదు.

– బుర్రి రాజయ్య, ఆరెపల్లి

అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వినయ్‌భాస్కర్

భారత శాస్త్ర విజ్ఞానగని అబ్దుల్ కలాం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జూలై 27 : భారత శాస్త్ర విజ్ఞానగని భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పశ్చిమ నియోజక వర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన జరిగిన అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమానికి దాస్యం హాజరయ్యారు. కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలాం సేవలను దేశం మరువదన్నారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఆయన కీర్తి అజరామరం అన్నారు. అబ్దుల్ జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచస్థాయిలో నిలిపిన మహ నీయుడు కళాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేశ్, నాయకులు నయీముద్దీన్, జానకీరాములు, బుద్ధె వెంకన్న, రామ్మూర్తి పాల్గొన్నారు.

'స్వధార్'లో ఉచిత వైద్య శిబి